

వివిధ పార్టీల నాయకులకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

# బీఆర్ఎస్‌లోకి వలసలు

యాదగిరిగుట్ట, నవంబర్ 13 : బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతుందని, స్వచ్ఛందంగా సీఎం కేసీఆర్, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతకు మద్దతు పలుకుతున్నారని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో బొమ్మలరామారం మండలంలోని నాగినేనిపల్లికి చెందిన 200 మంది గొర్ల కురుమ సంఘం నాయకులు, మైలారంమీదితండా నుంచి 50 మంది, గుండాల మండలంలోని అనంతారానికి చెందిన 50 మంది కాంగ్రెస్ నాయకులు, ఆలేరు మండలంలోని గుండ్లగూడేనికి చెందిన కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు కేతావత దీప్లానాయక్ తోపాటు 50 మంది, టంగుటూరుకు చెందిన 200 మంది కాంగ్రెస్, సీపీఎం నాయకులు, తుర్కపల్లి మండలంలోని దత్తాయిపల్లికి చెందిన హమాలి సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు గుర్రాల రాములుతోపాటు 150 మంది, రాజాపేట మండలంలోని పాముకుంటకు చెందిన 200 మంది కాంగ్రెస్ నాయకులు, కుర్రారం గ్రామానికి చెందిన 50 మంది హమాలీ సంఘం నాయకులు, బేగంపేటకు చెందిన 150 మంది, బీడీ కార్మికులు, చల్లూరు గ్రామానికి చెందిన 50 మంది నాయకులు, ఇస్లాంనగరం నుంచి 50 మంది, బొమ్మలరామారం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ నాయకులు, ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు నుంచి 100 మంది కాంగ్రెస్ యువజన నాయకులు, 4వ వార్డు నుంచి 50 మంది, మార్కెండేయ కాలనీ నుంచి 50 మంది, సిల్క్‌నగర్ నుంచి 50 మంది నాయకులు, తుర్కపల్లి మండలంలోని కేవులతండాకు చెందిన 50 మంది కాంగ్రెస్, విద్యార్థి సంఘం నాయకులు, యాదగిరిగుట్ట మండలంలోని గౌరాయిపల్లికి చెందిన 100 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పాల్గొన్నారు.



ఆలేరు రూరల్ : శ్రీనివాస్‌పురంలో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ నవ్యాశోభన్‌బాబు

## బీఆర్ఎస్ ప్రచార జోరు

బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు.



ఆత్మకూరు(ఎం) పల్లెల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కుమార్తె అంజలి



తుర్కపల్లి : నాగాయపల్లి ప్రచారంలో పాల్గొన్న మండల బీఆర్ఎస్ నాయకులు



రాజాపేట : కాశేగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న మైనార్టీ నాయకులు కరీం, మగ్దూం, ఖాసీం

## 3 గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలా..

# 24 గంటలు ఇచ్చే బీఆర్ఎస్ కావాలా

అడ్డగూడూరు, నవంబర్ 13 : రైతులు కాంగ్రెస్ చెబుతున్న 3 గంటల విద్యుత్ వైపు ఉంటారా.. లేక సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఉచితంగా అందిస్తున్న 24 గంటల విద్యుత్ వైపు ఉంటారో ఆలోచించుకోవాలని బీఆర్ఎస్ తుంగతుర్తి నియోజక వర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండలంలోని డి.రేపాక, కంచనపల్లి, బొడ్డుగూడెం, చిర్రగూడూరు, కోటమర్తి గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు త్వరలో బస్వాపురం ప్రాజెక్ట్ గుండా కాళేశ్వరం జలాలు రానున్నట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో 6 మండలాలకు కాళేశ్వరం జాలాలతో దాదాపు 95 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు చెప్పారు. రూ.50 లక్షలతో దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో 50 వేల మందికి ఆసరా ఫించన్లు, 95 వేల మందికి రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అందుతున్నట్లు వివరించారు. ఎన్నికల తర్వాత తెల్లరేషన్ కార్డు దారులకు కేసీఆర్ బీమా, రూ.400కే గ్యాస్ సిలిండర్ అందివ్వడంతోపాటు గృహలక్ష్మి, బీసీ బంధు, దళిత బంధును దశల వారీగా అర్హులైన వారికి అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల పోలింగ్‌లో కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు.



డి.రేపాకలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

### కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దు : కంచర్ల రామకృష్ణారెడ్డి

కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. 60 ఏండ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడు కొత్తగా వాళ్లు ఏమి చేస్తారన్నారు. కాంగ్రెస్ సీఎం అభ్యర్థి ఎవరో చెప్పే దమ్ము ఆ పార్టీ నాయకులకు ఉందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థులు దొరకక బీఆర్ఎస్ నుంచి తీసుకుని, పార్టీ సభ్యత్వం లేని వారికి ఎమ్మెల్యే సీట్లు ఇస్తున్నట్లు ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి రేటేంతరెడ్డిగా మారడని దుయ్యబట్టారు. 10 హెచ్‌పీ మోటార్లు రైతులు ఉపయోగించరని వ్యవసాయం మీద కనీస అవగాహన లేకుండా రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నట్లు విమర్శించారు. కంచనపల్లి గ్రామానికి చెందిన రైతు హన్మకొండ ఆనందాచారి రైతు బంధు ద్వారా వచ్చిన డబ్బులు రూ.50 వేలు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు ఎన్నికల ఖర్చు కోసం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతీఅయోధ్య, సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి హేంద్రనాథ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యంగౌడ్, నాయకులు కంచర్ల చలపతిరెడ్డి, కన్న వీరస్వామి, చిత్తలూరి నరేశ్, వెంపల్ల నర్సిరెడ్డి, కుకునూరు వెంకట్‌రెడ్డి, ఎల్లంల వీరాస్వామి, కమ్మంపాటి పరమేశ్, పాశం విష్ణువర్ధన్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.



డి.రేపాకలో ప్రచారానికి హాజరైన స్థానిక ప్రజలు

## అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మోత్కూరు : అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. అడ్డగూడూరు మండల ఎన్నికల ప్రచారంలో మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన పలువురు యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కండ్ల ముందు కనిపిస్తున్న తుంగతుర్తి నియోజక వర్గ అభివృద్ధిని చూసి పార్టీలకతీతంగా కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని కోరారు. పురుగుల అజయ్, పంగ నర్సింహ, ఆరె పవన్, అన్నెబోయిన దుర్గాప్రసాద్‌తో పాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కమిటీ సభ్యుడు జంగ శ్రీను, శాఖ గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి, సింగిల్ విండో డైరెక్టర్ పురుగుల మల్లయ్య, నాయకులు జంగ నర్సయ్య, పురుగుల పెద్ద మల్లయ్య, ఇక్కిరి నాగరాజు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ హనుమంతు కే జెండగే

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 13 : ఎన్నికల విధుల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే అధికారులకు సూచించారు. సోమవారం ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి వాసాలమర్రి, భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి గూడూరు అంతర్ జిల్లా చెక్ పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కలెక్టరేట్‌లోని ఫ్లయింగ్ స్క్వాడ్ టీము, వీడియో సర్వైవల్ టీమ్, స్టాటిస్టికల్ సర్వైవల్ టీముల కంట్రోల్ రూమును సందర్శించి పనితీరును తెలుసుకున్నారు. వచ్చిన ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు ఉన్నారు.

### కుర్రారం గ్రామస్తుల మద్దతు గొంగిడి సునీతకే..

రాజాపేట, నవంబర్ 13 : మండలంలోని కుర్రారం గ్రామంలో జాల సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో సబ్బండ వర్గాల నాయకులు సోమవారం బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి మద్దతు ప్రకటించారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే మరిన్ని కొత్త పథకాలు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జూకంటి మమతాబాలస్వామి, ఉప సర్పంచ్ బూత్కూరి నర్సింహారెడ్డి, నాయకులు పాండవుల లక్ష్మణ్‌గౌడ్, మల్లారెడ్డి, బొడ్డు భాస్కర్, మేడి శ్రీను, దామోదర్‌రెడ్డి, ఐలయ్య, శేఖర్ పాల్గొన్నారు.



ప్రభుత్వ విప్ గొంగిడి సునీతకు మద్దతు తెలుపుతున్న గ్రామస్తులు

### నేడు ఆత్మకూరు(ఎం)లో గొంగిడి సునీత ఎన్నికల ప్రచారం

ఆత్మకూరు(ఎం), నవంబర్ 13 : ఆత్మకూరు(ఎం) మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

### టీఎమ్మార్పీఎస్ మోటకొండూర్ మండలాధ్యక్షుడిగా వంగపల్లి ఉప్పలయ్య

యాదగిరిగుట్ట, నవంబర్ 13 : టీఎమ్మార్పీఎస్ మోటకొండూర్ మండలాధ్యక్షుడిగా వంగపల్లి ఉప్పలయ్య నియమితులయ్యారు. ఈ మేరకు ఆలేరులో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు గణేశ్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లూరి వెంకటేశ్, ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి కుమ్మరికుంట్ల గణేశ్ పాల్గొన్నారు.